# గ్రూప్ - 2
## తెలంగాణ హిస్టరీ ప్రత్యేకం

## కాకతీయానంతర యుగం

1. మనో వైజ్ఞానిక శాస్త్రవేత్తగా చరిత్రకారులు ఎవరిని అభివర్ణించారు?
   1) ఏకామ్రనాథుడు
   2) పాల్కురికి సోమనాథుడు
   3) కొరవి గోపరాజు
   4) పిల్లలమర్రి పినవీరభద్రుడు
2. 'ప్రభులింగ లీలలు' అనే ద్విపద కావ్యాన్ని రాసినవారు?
   1) రెండో పిడుమర్తి సోమనాథుడు
   2) మొదటి పిడుమర్తి సోమనాథుడు
   3) కొరవి గోపరాజు 4) సోమన
3. 'సింహాసన ద్వాత్రింశిక'కు మూల గ్రంథం?
   1) రఘువంశం 2) నవనాథ చరిత్ర
   3) విక్రమార్క చరిత్ర
   4) ప్రతాపరుద్ర చరిత్ర
4. ఏ గ్రంథాన్ని కాకతీయుల కాలం నాటి 'సాంఘిక చరిత్ర'గా పేర్కొంటారు?
   1) రఘువంశం 2) నవనాథ చరిత్ర
   3) విక్రమార్క చరిత్ర
   4) ప్రతాపరుద్ర చరిత్ర
5. సకల ధర్మసారం రాసినవారు?
   1) గౌరన 2) త్రిలోకభేది
   3) సూరన 4) కొరవి గోపరాజు
6. మాలిక్ మక్బూల్ అసలు పేరు?
   1) నాగయ్యగన్నయ 2) నుస్రత్‌ఖాన్
   3) ఫిరోజ్‌షా 4) కలీంఉల్లా
7. కందనామాత్యుని రచన?
   1) నీతి తారావళి 2) రసార్ణవ సుధాకరం
   3) సంగీత సుధాకరం 4) మదన విలాసం
8. తొలి సంకలన గ్రంథకర్త?
   1) విశ్వేశ్వరుడు 2) మాయూభట్టు
   3) మడికిసింగన 4) పశుపతి నాగనాథకవి
9. పద్మపురాణం, భాగవత దశమ స్కంధాలను అంకితం పొందినవారు?
   1) ముప్ప భూపాలుడు
   2) కందనామాత్యుడు
   3) మాధవ భూపాలుడు
   4) రెండో సింగభూపాలుడు
10. తొలి తెలుగు సంకలన గ్రంథం?
    1) మదన విలాసం 2) రసార్ణవ సుధాకరం
    3) సకలనీతి సమ్మతం 4) నీతి తారావళి
11. ఏ గ్రంథం ద్వారా పద్మనాయకుల కాలం నాటి మనుషుల ప్రవర్తన తెలుస్తుంది?
    1) నీతి తారావళి 2) మదన విలాసం
    3) రసార్ణవ సుధాకరం
    4) సకలనీతి సమ్మతం
12. ఏ గ్రంథం ద్వారా కాలగర్భంలో కలిసిపోయిన చాలామంది కవుల గురించి తెలుస్తుంది?
    1) రసార్ణవ సుధాకరం 2) నీతి తారావళి
    3) సకలనీతి సమ్మతం 4) మదన విలాసం
13. తెలుగువారిలో మొదటి సంస్కృత కవయిత్రి?
    1) కుప్పాంబిక 2) గంగాదేవి
    3) నాగాంబిక 4) మొల్ల
14. 'మధురావిజయం' అనే సంస్కృత కావ్యాన్ని రాసినవారు?
    1) నాగాంబిక 2) మొల్ల
    3) కుప్పాంబిక 4) గంగాదేవి
15. గంగాదేవి ఏ రాజవంశీయుల ఆడబిడ్డ?
    1) చెరకు రెడ్లు
    2) ముసునూరు నాయకులు
    3) కాకతీయులు 4) పద్మనాయకులు
16. మహాకవి పోతన కొద్దికాలం ఎవరి ఆస్థానంలో ఉన్నారు?
    1) మొదటి సింగభూపాలుడు
    2) రెండో సింగభూపాలుడు
    3) మూడో సింగభూపాలుడు
    4) అనపోతనాయకుడు
17. 'దేశీ ఛందస్సు'కు మార్గదర్శకుడు?
    1) పాల్కురికి సోమనాథుడు
    2) పోతన 3) కందుకూరి రుద్రకవి
    4) మడికి సింగన
18. రాజాశ్రయాన్ని తిరస్కరించిన కవి?
    1) మడికి సింగన 2) పోతన
    3) పాల్కురికి సోమనాథుడు
    4) కందుకూరి రుద్రకవి
19. అనేక కావ్యాలకు వ్యాఖ్యానం రాసిన కవి?
    1) కందుకూరి రుద్రకవి 2) మడికి సింగన
    3) మల్లినాథసూరి 4) పోతన
20. మల్లినాథసూరి ఏ ప్రాంత వాసి?
    1) కొలిచెలిమె 2) పిల్లలమర్రి
    3) ఓరుగల్లు 4) రాచకొండ
21. మూడో సింగభూపాలుడితో సత్కారం పొందిన గొప్ప వ్యాఖ్యాత?
    1) కందుకూరి రుద్రకవి 2) మడికి సింగన
    3) పోతన 4) మల్లినాథసూరి
22. తొలి కల్పిత కావ్యం?
    1) ధనాభిరామం 2) నవనాథ చరిత్ర
    3) శ్రీరంగ మహాత్మ్యం 4) భోజరాజీయం
23. గౌరన రాసిన ప్రసిద్ధ గ్రంథం?
    1) భోజరాజీయం 2) శ్రీరంగ మహాత్మ్యం
    3) నవనాథచరిత్ర 4) శిషుపాలవధ
24. 'నాథ' సంప్రదాయాన్ని ప్రవేశపెట్టిన వారు?
    1) గౌరన 2) పాల్కురికి సోమన
    3) నూతనకవి సూరన
    4) అనంతామాత్యుడు
25. 'ధనాభిరామం' అనే తొలి కల్పిత కావ్యాన్ని రాసిన కవి?
    1) గౌరన 2) అనంతామాత్యుడు
    3) పాల్కురికి సోమన 4) నూతనకవి సూరన
26. గౌరన ఏ ప్రాంత వాసి?
    1) ఓరుగల్లు 2) కొలిచెలిమె
    3) రాచకొండ 4) భువనగిరి
27. తెలంగాణలో 'బంధ కవిత్వ' ప్రక్రియకు ఆద్యుడు?
    1) భైరవ కవి 2) గౌరన
    3) సూరన 4) అనంతామాత్యుడు
28. 'భోజరాజీయం' కావ్య రచయిత?
    1) సూరన 2) గౌరన
    3) అనంతామాత్యుడు 4) భైరవకవి
29. 'కువలయాశ్వ చరిత్ర' రచయిత?
    1) సూరన 2) భైరవకవి
    3) ఏర్చూరి సింగన 4) గౌరన
30. నారాయణ శతకం ఎవరి రచనగా ఇటీవల చరిత్రకారులు అభిప్రాయపడ్డారు?
    1) వెలిగందల నారయ
    2) బొప్పరాజు 3) ఏర్చూరి సింగన
    4) పిల్లలమర్రి పినవీరభద్రుడు
31. భాగవత పంచమ స్కంధ రచయిత?
    1) బొప్పరాజు గంగన
    2) ఏర్చూరి సింగన
    3) గౌరన 4) సూరన
32. 'వాణి నా రాణి' అని సగర్వంగా చెప్పుకొన్న మహాకవి?
    1) గౌరన 2) పిల్లలమర్రి పినవీరభద్రుడు
    3) బొప్పరాజు 4) సూరన
33. కాకతీయుల వంశోత్పత్తిని, చరిత్రను తెలియజేసిన తొలి తెలుగు చరిత్రకారుడు?
    1) సూరన 2) గౌరన
    3) పిల్లలమర్రి పినవీరభద్రుడు
    4) ఏకామ్రనాథుడు
34. తెలుగులో తొలి చారిత్రక గ్రంథం?
    1) విక్రమార్క చరిత్ర
    2) ప్రతాపరుద్ర చరిత్ర
    3) నవనాథ చరిత్ర 4) రఘువంశం
35. కొరవి గోపరాజు ఏ ప్రాంతవాసి?
    1) వేముగల్లు 2) రాచకొండ
    3) ఓరుగల్లు 4) భువనగిరి

### సమాధానాలు

1) 3; 2) 1; 3) 3; 4) 4; 5) 2;
6) 1; 7) 1; 8) 3; 9) 2; 10) 3;
11) 1; 12) 3; 13) 2; 14) 4; 15) 3;
16) 3; 17) 1; 18) 2; 19) 3; 20) 1;
21) 4; 22) 1; 23) 3; 24) 1; 25) 4;
26) 3; 27) 1; 28) 3; 29) 3; 30) 1;
31) 1; 32) 2; 33) 4; 34) 2; 35) 1.